మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

దేవాదాయ, పోలీసు శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ 36 మంది అభ్యర్థుల నుంచి సుమారు రూ.7 కోట్లు వసూలు చేసిన కేసును ఉద్దేశపూర్వకంగా నీరుగార్చేందుకు.. జనసేన నాయకులను తప్పించేందుకు ప్రయత్నం జరుగుతోంది. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి అసలైన దోషులను శిక్షించాలని బాధితులు, వైయస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



రూ.7 కోట్ల జనసేన స్కాంలో సూత్రధారులెవరు?

కేసును నీరుగార్చి.. డొంకలను తప్పించేందుకు పెద్దల కుట్రలు

- నకిలీ అపాయింట్ మెంట్ లెటర్లు, ఐడీ కార్డులతో మోసం
- పవన్ కల్యాణ్ సన్నిహితురాలు కోట రుక్మిణి, కేకే, పెద్దిరాజు, ధరణికృష్ణ కీలక పాత్ర
- స్కాం బయటపడటంతో ధరణికృష్ణను ఇరికించి మిగిలిన సూత్రధారులు తప్పించేందుకు కుట్రలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులతో కేసును తారుమారు చేసేందుకు యత్నం
- ధరణికృష్ణ వీడియోలతో మొత్తం వ్యవహారం వెలుగులోకి
- వసూలు చేసిన డబ్బంతా ఎవరికి చేరింది?
- నియామక పత్రాలు ఎవరు తయారు చేశారు?
- ప్రభుత్వ వెబ్‌సైట్ లాగిన్ వివరాలు ఎలా అందాయి?
- వీటికి సమాధానం దొరకాలంటే నిష్పక్షపాత దర్యాప్తు అవసరం

- మిగతా 2-3 పేజీల్లో..

ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల నుంచి భారీగా డబ్బు వసూలు



చంపేస్తామంటున్నారు..

నమ్మి కొడుకుతో వీడియో తీశారు

ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలు వ్యవహారంలో వాకు ఏ సంబంధం లేదు

నిరుద్యోగులను ముంచిన జనసైనికులు ఎవరు?

- జనసేన ప్రధాన కార్యాలయంలో కీలక వ్యక్తులే బాధ్యులంటున్న నిందితురాలు ధరణి కృష్ణ
- తనను ఇరికించారని పోలీసులతో అరెస్టు చేయించారని వెల్లడి
- ఈ మేరకు ఆదివారం సెల్ఫీ వీడియో విడుదల
- సోమవారం ఆమెపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి ?

పెద్దాపురం, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగాలిప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి రూ.7 కోట్లు దండుకోవడంలో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో కీలక వ్యక్తులదే ప్రధాన పాత్ర అని ఆరోపణలు చేసిన నిందితురాలు ధరణి కృష్ణపై దాడి జరిగింది. ఆమెపై సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని, విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందినట్లు సోషల్ మీడియాలో కొన్ని పత్రాలు వైరల్ అవుతున్నాయి. నిందితురాలను మోసం చేసిన వ్యవహారంపై ధరణి కృష్ణ ఆదివారం కొన్ని సెల్ఫీ వీడియోలు విడుదల చేశారు. జనసేన పార్టీ కార్యాలయం లో కీలక బాధ్యతల్లో పని చేసిన నాయకులు, పార్టీ నాయకుల పేర్లు తనకు ఇందులో ఇరికించి, వారు తప్పించుకునేందుకు కోటి కోట్లు తనను బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ధరణి కృష్ణ ఆరోపించారు. పోలీసులు తనను అనధికారికంగా ఆరెస్టు చేశారని ఆ వీడియోల్లో తెలిపారు. హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైన తర్వాత ఆమెను పోలీసులు విడిచి పెట్టారని, ఆమె ఆరోపించిన విధంగా ఈ వ్యవహారంలో పెద్ద వ్యక్తులు పోలీసులను నడిపిస్తున్నట్లు తెలిసిపోతోందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. 36 మందిని మోసం చేసిన ఈ వ్యవహారంపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కోరిస్తే, ఆ బాధితుల బ్యాంకు అకౌంట్లను పరిశీలించి, వారి నుంచి డబ్బులు ఎవరికి వెళ్లాయో విచారణ జరిపే వారిని, పోలీసులు ఈ చర్యలను తీసుకోకపోగా, ఇతర అంశాలతో కేసును బలహీన పరిచి అసలు నిందితులను తప్పించే ఎత్తుగడ కనిపిస్తోందని సోషల్ మీడియాలో పలువురు ఆరోపిస్తున్నారు.